సిఎం చేతుల మీదుగా 362 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు



2 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 17, జనవరి 2026

# 18న పాలేరుకు సీఎం రేవంత్ రెడ్డి

- రూ. 362 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- చారిత్రక ఘట్టం.. మేడారంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ: మంత్రి పొంగులేటి





2 లో..

ఖమ్మం, సూర్య బ్యూరో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత ఉమ్మడి జిల్లాల పర్యటనలో భాగంగా ఈ నెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

## వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింతపదును పెడదాం

-పోరాటాల ఖిల్లా.. ఖమ్మం సభకు కదలండి
-ఖమ్మం నగరాన్ని ఎర్ర సంద్రంలా మారుద్దాం
-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



2 లో..

కొత్తగూడెం/లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) - వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింత పదును పెడదామని, ఖమ్మం నగరంలో సిపిఐ శతాబ్ది ముగింపుబహిరంగ సభను వేదికగా చేసుకునేందుకు సంసిద్ధులు కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఈ నెల 18న ఖమ్మం నగరంలో జరిగే శతాబ్ది ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కొత్తగూడెం పట్టణపరిధిలోని వన్నందాస్ గడ్డ, పాతకొత్తగూడెం, బర్మా క్యాంపు, ప్యూన్ బస్తి, బూడిదగడ్డ, మేదరబస్తీ, ప్రగతి నగర్, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో అయన పాల్గొని మాట్లాడారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఖమ్మంలో ట్రాఫిక్ ఆంక్షలు: ట్రాఫిక్ ఏసీపీ





2 లో..

ఖమ్మం సూర్య బ్యూరో

ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఖమ్మంలో ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు అమలులో ఉంటాయని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. కావున వాహన ప్రయాణికులు ట్రాఫిక్ ఆంక్షలు/ మళ్లింపును దృష్టిలో పెట్టుకుని పోలీసులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించి తమ గమ్యస్థానానికి చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# అపర భగీరథుడు 'తుమ్మల'
# రైతుల్లో కొత్త వెలుగులు!

- మంత్రి కృషితో పామాయిల్ సాగులో సరికొత్త చరిత్ర
- ఎకరాకు లక్షన్నర ఆదాయం.. రైతులకు 'రాజభోగం'
- ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా ఉన్న దమ్మపేట మండలం, నేడు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దూరదృష్టితో
- పామాయిల్ సాగుకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. శుక్రవారం తన
- నాగుపల్లి గ్రామంలో పర్యటించిన మంత్రి, సామాన్య రైతు బిడ్డలా
- మిత్రులతో కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు.
- రైతులు సాధిస్తున్న అద్భుత ప్రగతిని చూసి ఆయన పులకించిపోయారు.
- రైతే రాజు.. అది తుమ్మల మార్క్



2 లో..

# సిఎం చేతుల మీదుగా 362 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**జనవరి 19న మేడారం అభివృద్ధి పనులు సీఎం ప్రారంభిస్తారు**
**సీఎం పర్యటనపై పత్రిక సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, సూర్య బ్యూరో

పాలేరు నియోజకవర్గంలో 362 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుక్రవారం మద్దులపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం, జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనపై మీడియా సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం పరిధిలోని మద్దులపల్లిలో జెఎన్టియు కళాశాల భవన నిర్మాణానికి, మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ కు శంకుస్థాపనలు, నూతన మార్కెట్ యార్డు, కూసుమంచి లో 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పైలాన్ ఆవిష్కరణ,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం జనవరి 18న ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరుగుతుందని అన్నారు.సీఎం పర్యటనలో డిప్యూటీ సీఎం, ఇంచార్జీ మంత్రి శ్రీహరి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజ నర్సింహాతో పాటు తాను పాల్గొంటారని తెలిపారు. 362 కోట్ల రూపాయల విలువ గల అభివృద్ధి పనులకు పాలేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక కార్పోరేషన్, 6 మున్సిపాలిటీలకు సంబంధించిన రాబోయే మున్సిపల్ ఎన్నికల కోసం ముఖ్య కార్యకర్తలతో సీఎం సమావేశం నిర్వహిస్తారని, డివిజన్లు మున్సిపల్ వార్డులకు సంబంధించి ముఖ్యమైన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి ఆహ్వానించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల మధ్యలో తిరుగుతూ వారి కష్టాలు తొలగించే విధంగా ప్రత్యక్షంగా ప్రజల పక్షాన నిలబడి వారికి మంచి జరిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల ప్రచారంతో పాటు ఉమ్మడి జిల్లాల వారీగా పరిస్థితులను ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికల కోసం తాము పని చేయమని, ఇందిరమ్మ ఇండ్లను ఎన్నికల కోసం ప్రారంభించలేదని, అర్హులైన లబ్ధిదారులు అందరికీ అందిస్తామని అన్నారు. బొమ్మలు చూపే ప్రభుత్వం కాదని, ప్రజాప్రభుత్వం అని, తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేసే ప్రభుత్వం అని, కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల కార్యక్రమానికి కూడా ముఖ్యమంత్రి హాజరవుతారని మంత్రి తెలిపారు.

మేడారంలో జనవరి 28 నుంచి జనవరి 31 వరకు సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతుందని, ప్రతి రెండు సంవత్సరాలకు జాతర జరగడం సర్వ సాధారణం అని, ఈ సారి జరిగే జాతరకు ప్రత్యేకత ఉందని, ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అక్కడ కాకతీయుల రాతి కట్టడాల తరహాలో సుందరీకరణ, శాశ్వత రాతి కట్టడాలను అద్భుతంగా నిర్మించామని అన్నారు. పూజారుల సూచనల ప్రకారం జనవరి 19న మేడారం అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని, జనవరి 18న సాయంత్రం మేడారంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం జరుగుతుందని అన్నారు. కుంభమేళా తరహాలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు 'తుమ్మల'.. రైతుల్లో కొత్త వెలుగులు!

దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో పామాయిల్ రైతులకు నేడు కనకవర్షం కురుస్తోంది. పామాయిల్ సాగును ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లిన ఆయన, రైతులకు మేలైన మొక్కలు మరియు సబ్సిడీలు అందేలా వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. దీని ఫలితంగా నేడు రైతులకు ఎకరాకు సుమారు రూ. 1,30,000 నుంచి రూ. 1,50,000 వరకు నికర ఆదాయం లభిస్తోంది. ఒక జిల్లా కలెక్టర్ జీతం కంటే మన రైతుల సంపాదన ఎక్కువగా ఉండాలన్నదే నా ఆశయం అని ఆయన ఈ భేటీలో పేర్కొన్నారు.ఎన్ని ఉన్నత పదవులు అలంకరించినా, తన మూలాలను మర్చిపోని మంత్రి నాగుపల్లిలో తన చిన్ననాటి స్నేహితులతో కలిసి గడిపారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూనే, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి మా కోసం చేసిన కృషి వెలకట్టలేనిది అని ఆయన అందించిన ప్రోత్సాహం వల్లే నేడు మా పిల్లల భవిష్యత్తుకు భరోసా దొరికింది అని నాగుపల్లి గ్రామస్థులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

–మిత్రుల మాటలకు మంత్రి మురిపెము

ముఖ్యంగా ఈ ఆత్మీయ సంభాషణలో ఒక ఆసక్తికర విషయం చర్చకు వచ్చింది. మంత్రి పాత మిత్రులు మాట్లాడుతూ.. తమ ప్రాంతంలో పామాయిల్ తోటను ఎకరాకు రూ. 1,30,000 చొప్పున కౌలుకు ఇచ్చామని, ఆ లెక్కన ఒక రైతు తన 15 ఎకరాలకు సంవత్సరానికి ఏకంగా 19 లక్షల 50 వేల రూపాయల ఆదాయం వచ్చిందని వివరించారు. రైతులకు ఈ స్థాయిలో భారీ లాభాలు రావడం చూసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంతో పులకించిపోయారు.

వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింతపదును పెడదాం

దేశంలో మతోన్మాద, కార్పొరేట్ శక్తుల ఆగడాలను అడ్డుకోగల శక్తి కేవలం ఎర్రజెండాకే ఉందన్న విషయాన్ని ఈ వందేళ్ల చరిత్ర నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మంలో ప్రదర్శించబోయే వేలాది మంది క్రమశిక్షణాయుత రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, విప్లవ గీతాల సాంస్కృతిక ప్రదర్శనలు పీడిత వర్గాల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఈ సభను సక్సెస్ చేయాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర, జిల్లా ప్రచార జాతుల ద్వారా విస్తృతంగా ప్రచారం పూర్తిచేశామని, కరపత్రాలు, పోస్టర్లు, మీడియా మాధ్యమాల ద్వారా అన్నివర్గాల ప్రజలకు, ప్రతి గడపకు బహిరంగసభ సమాచారాన్ని చేరవేశామని, లక్షమంది జిల్లా నుంచి స్వచ్ఛందంగా ఖమ్మం తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు.ఈ సమావేశాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, నాయకులు నూనావత్ గోవిందు, గోపి కృష్ణ, గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, శాపావత్ రవి, మోతిరాం, రాములు తదితరులు పాల్గొన్నారు.

# 18న పాలేరుకు సీఎం రేవంత్ రెడ్డి

శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం రూ. 362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు.

**– పాలేరు గడ్డపై అభివృద్ధి పండుగ**

మద్దులపల్లిలో జేఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపన, నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం చేయడంతో పాటు.. మున్నేరు–పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులను సీఎం ప్రారంభిస్తారు. అదేవిధంగా మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ను ప్రారంభిస్తారు. అలాగే కూసుమంచిలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొంటారని వివరించారు. ఇదే వేదికగా రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సన్నద్ధతపై ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తలతో సీఎం దిశానిర్దేశం చేయనున్నారని పొంగులేటి తెలిపారు.

**తొలిసారిగా హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ భేటీ..**

రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా ఈ నెల 18న మేడారంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం (క్యాబినెట్ మీటింగ్) నిర్వహించనున్నట్లు పొంగులేటి ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ భేటీ జరగడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. "గత ప్రభుత్వంలా ఎన్నికల వేళ బొమ్మలు చూపడం మా అలవాటు కాదు.. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేసే ప్రభుత్వమిది" అని స్పష్టం చేశారు.

**కుంభమేళాకు మించి మేడారం ఏర్పాట్లు**

సమ్మక్క–సారలమ్మ జాతరను కుంభమేళా కంటే అద్భుతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. మేడారంలో కాకతీయుల నాటి వైభవం ఉట్టిపడేలా నిర్మించిన రాతి కట్టడాలను 19వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. అలాగే గడువు ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఖమ్మంలో ట్రాఫిక్ ఆంక్షలు: ట్రాఫిక్ ఏసీపీ



అదేవిదంగా భారీ వాహనాలు, లారీలకు ఇబ్బందులు తలెత్తకుండా.. ట్రాఫిక్ సజావుగా వెళ్లే వరకు హోల్డింగ్ పాయింట్లలో నిలుపుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఆంక్షలు నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతున్న దృశ్య నగర ప్రజలు, వాహనదారులు అవసరం ఉంటే తప్ప తమ వాహనాలను రోడ్లపైకి తీసుకురావద్దని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు

**–ఖమ్మం మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు**

రాజమండ్రి– దేవరపల్లి – జంగారెడ్డిగూడెం– అశ్వరావుపేట– సత్తుపల్లి– భద్రాచలం– కొత్తగూడెం –మణుగూరు మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనాలు (కార్లు, చిన్న వాహనాలు మాత్రమే) కల్లూరు మరియు వైరా సోమవరం గ్రామం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి కోదుమూరు వద్ద హైవే దిగి అల్లిపురం మీదుగా బోనకల్ రోడ్డు చేరుకొని ధంసలపురం బ్రిడ్జి దగ్గర నుండి మరల గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి హైదరాబాద్ వెళ్ళవలసి ఉంటుంది.

**–హైదరాబాద్ నుంచి భద్రాచలం / కొత్తగూడెం వైపు వెళ్లే వాహనాలు**

హైదరాబాద్ నుండి భద్రాచలం– కొత్తగూడెం సత్తుపల్లి – అశ్వరావుపేట– –రాజమండ్రి వెళ్ళు వాహనాలు పొన్నెకల్లు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే మీదుగా వెంకటగిరి క్రాస్ రోడ్ వద్ద హైవే దిగి (కార్లు,చిన్న వాహనాలు మాత్రమే) ప్రకాష్ నగర్, చర్చి కాంపౌండ్, ముస్తఫా నగర్, అల్లిపురం మీదుగా కోదుమూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి కింద నుండి వందనం మీదుగా కొత్త కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు చేరుకొని భద్రాచలం – రాజమండ్రి వైపు వెళ్ళవలసి ఉంటుంది.

**–సత్తుపల్లి / అశ్వరావుపేట నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు**

సత్తుపల్లి –అశ్వరావుపేట నుంచి వరంగల్ వైపునకు వెళ్లి వాహనాలు ఖమ్మం కలెక్టరేట్ దాటిన తర్వాత ఎస్ఆర్ గార్డెన్ నుంచి రఘునాథపాలెం ఆపిల్ సెంటర్ మీదుగా లింగాల చేరుకొని డోర్నకల్– మహబూబాద్ మీదుగా వరంగల్ వెళ్ళవలసి ఉంటుంది.

**–ఇల్లందు నుంచి ఖమ్మం పట్టణంలోకి వచ్చే వాహనాలు**

ఇల్లందు నుండి ఖమ్మం పట్టణంలోకి వచ్చే వాహనాలు రఘునాథపాలెం ఆపిల్ సెంటర్ నుండి ఎస్సార్ గార్డెన్ వచ్చి గోపాలపురం– గొల్లగూడెం మీదుగా లకారం చేరుకొని ఖమ్మం పట్టణంలోకి వెళ్లవలసి ఉంటుంది.

**–వరంగల్ నుంచి ఖమ్మం / సత్తుపల్లి / కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు**

వరంగల్ నుండి సత్తుపల్లి – రాజమండ్రి– కొత్తగూడెం మరియు ఖమ్మం పట్టణం లోకి వచ్చే (కార్లు, చిన్న వాహనాలు మాత్రమే) ఎదులాపురం ఎక్స్ రోడ్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్ మీదుగా నాయుడుపేట చేరుకొని అక్కడి నుండి గాంధీ చౌక్ మీదుగా చర్చి కాంపౌండ్ ముస్తఫానగర్– అల్లిపురం కోదుమూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బిడ్జి కింద నుండి వందనం మీదుగా కొత్త కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు కు వెళ్లవలసి ఉంటుంది.

# ధూంధాం గా ముగిసిన మండల దశాబ్ది ఉత్సవాలు

-ఉత్సాహంగా పాల్గొన్న పలు పార్టీల నాయకులు..
-ఏ లోటు లేకుండా హరిహర ఫౌండేషన్ సభ్యులు ఏర్పాట్లు..
-మండల దశాబ్ది ఉత్సవాలు- సంక్రాంతి సంబరాలు విజయవంతం..
- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు...







**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**
అన్నపురెడ్డిపల్లి మండల అవతరణ దశాబ్ది ఉత్సవాలు / సంక్రాంతి సంబరాలు ధూమ్ ధామ్ గా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో హరిహర ఫౌండేషన్/ ఎమ్మెస్సార్ యూత్ ఆధ్వర్యంలో హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ నెల 11 నుండి జరుగుతున్న ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు, మండల స్థాయి వ్యాసరచన / వకృత్వ పోటీలు, భక్తి పాటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. చివరి రోజు మండల కేంద్రంలోని శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఉన్న మండపంలో ప్రత్యేకంగా హైదరాబాద్ వారి సాంస్కృతిక ధూంధాం కళాబృందం కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో మండల ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని కళాకారుల సాంస్కృతిక జానపద నృత్యాలు ఆసక్తిగా వీక్షించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే, అన్నపురెడ్డిపల్లి మండల అవతరణ ప్రదాత తాటి వెంకటేశ్వర్లు విచ్చేశారు . ఆయనతోపాటు వివిధ మండలాల నుండి రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ 2016 అక్టోబర్ 11న మండలం నూతనంగా ఏర్పాటు జరిగిందని, మండలం ఏర్పాటుకు ముఖ్యకారకుడు అప్పటి ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అని, ఆయనకు మండల ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని, ఆయన ప్రోత్సాహంతోనే మండల అభివృద్ధి జరిగిందని అలాంటి నాయకుడి సేవలు ఎప్పటికీ మరువలేనిదన్నారు. మండల అభివృద్ధికి సహకరించే ప్రతి ఒక్కరూ నాకు ఆప్తుడని, మండల అభివృద్ధే నా లక్ష్యం అని, తన జీవితం ఉన్నంతవరకు అన్నపురెడ్డిపల్లి బిడ్డగా గ్రామానికి సేవ చేస్తూనే ఉంటానని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలం ఏర్పడి దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామని, ప్రజా ప్రతినిధులు అలసత్వం వలన నూతన మండలానికి ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నోచుకోలేదని, ఇప్పటికైనా అధికార ప్రభుత్వం సొంత భవనాలకు శ్రీకారం చుట్టాలని పత్రికా ముఖంగా తెలియజేశారు. సంక్రాంతి పండగ అంటేనే పల్లెల్లో గంగిరెద్దులాటలు, పిండివంటలు, రంగురంగుల ముగ్గులు, పొట్టేలు కోడిపుంజుల ప్రదర్శన ఉంటాయని, వాటిని చూడాలంటే మనం ఆంధ్రాలో చూస్తామని, అలాంటిది శీనన్న అన్నపురెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని, శీనన్న ఎక్కడుంటే సంబరాలు అక్కడ ఉంటాయని, శీనన్న ఈ గ్రామంలో పుట్టడం దైవానుగ్రహం అని, అందుకే శివాలయం/ గ్రామదేవతలకు గూడు (ఆలయాలు) ఏర్పాటు చేసిన మహనీయుడు అన్నారు. అనంతరం వాలీబాల్, ముగ్గుల పోటీలు, వ్యాసరచన, వకృత్వ, భక్తి పాటలు గెలుపొందిన విజేతలకు నగదు,బహుమతులు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎంఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ప్రత్యేక ధన్యవాదాలు :-ఈ నెల 11 నుండి జరుగుతున్న మండల అవతరణ దశాబ్ది ఉత్సవాలు /సంక్రాంతి సంబరాలు విజయవంతం చేసినందుకు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెస్సార్ యూత్, శ్రీ అంకమ్మ తల్లి ఆలయ కమిటీ, శ్రీ శ్రీ కోదండ రామాలయ కమిటీ, గ్రామ పెద్దలకు హరిహర ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు మారగాని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉపసర్పంచ్ మారగాని అశోక్, పెద్దిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ వేముల నరేష్ బాబు, పెంట్లం సర్పంచ్ కారంశివ, తొట్టిపంపు సర్పంచ్ సున్నం సంఘవి వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ పానుగంటి రాఘవులు, నాయకులు కొత్తూరు వెంకటేశ్వరావు, చిలుకూరు రవి, వెంకటరెడ్డి, ప్రసాద్, నరసింహారావు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా పనిచేయాలి

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు**
**సెక్యూరిటీ గార్డులకు సిఎస్ఓ సూచన**



**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) –** సెక్యూరిటీ గార్డులు బాధ్యతాయుతంగా పనిచేయాలని..భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పలస బాలరాజు స్పష్టం చేశారు. శుక్రవారం మణుగూరు ఏరియాలోని అన్ని ఓపెన్ కాస్ట్ గనులను సందర్శించిన ఆయన అక్కడ అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, సెక్యూరిటీ సిబ్బంది విధి నిర్వహణను నిశితంగా పరిశీలించారు. ప్రధానంగా గనుల పరిసరాల్లో జరుగుతున్న దొంగతనాలను ఎలా నియంత్రించాలి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ఎలాంటి అప్రమత్తత అవసరం, విధి సమయంలో సెక్యూరిటీ గార్డ్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రతీ సెక్యూరిటీ గార్డు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని,చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. అలాగే రికార్డుల నిర్వహణ, ఎంట్రీఉఎగ్జిట్ రిజిస్టర్లు, పెట్రోలింగ్ విధానం, షిఫ్ట్ మార్పుల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా సీఎస్ఓ ప్రత్యేకంగా సూచనలు ఇచ్చారు. ఎస్ & పి సి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ తమ విధుల్లో సమన్వయంతో పనిచేయాలని, సమాచారాన్ని వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. అనంతరం సెక్యూరిటీ ఆఫీసర్ కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎస్ఓ పలస బాలరాజును బొకేతో ఆహ్వానించి సెక్యూరిటీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ యూనియన్ పిట్ సెక్రటరీ ఎం.కిరణ్ కుమార్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ కె. రాజు, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజనర్సు, జమేదారులు, ఎస్ & పి సి సెక్యూరిటీ గార్డ్స్, ఎంఎంఏ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కలిసి సీఎస్ఓను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఎస్ఓ పలస బాలరాజు మాట్లాడుతూౌమణుగూరు ఏరియాలో భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని,సెక్యూరిటీ విభాగంలో క్రమశిక్షణ, అప్రమత్తత తప్పనిసరిగా ఉండాలన్నారు. దొంగతనాల నియంత్రణలో సెక్యూరిటీ గార్డ్స్ పాత్ర అత్యంత కీలకమని, నిబద్ధతతో విధులు నిర్వహిస్తేనే భద్రత సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**డిఎస్పీ వంగ రవీందర్ రెడ్డి**



మణుగూరు ర్ సి/పినపాక, సూర్య(మేజర్ న్యూస్) తెలంగాణ రాష్ట్ర పోలీస్ డీజీపీ రోడ్డు ప్రమాదల నివారణ అవగాహన కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఎరైవ్ ఎలైవ్ అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐలాపురం క్రాస్ రోడ్ (ఇది వరకు రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రాంతం )వద్ద మణుగూరు డిఎస్పీ వంగ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రోడ్డు యూజర్స్, ప్రజలు అందరూ ట్రాఫిక్ రూల్స్ ని పాటిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు, అదేవిదంగా బ్లాక్ స్పాట్స్ వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. ప్రజలందరూ ఈ బ్లాక్ స్పాట్స్ వద్ద మరింత జాగ్రత్త గా ఉండాలన్నారు. గతంలో బ్లాక్ స్పాట్స్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితులుగా మారిన కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో హాజరై రోడ్డు ప్రమాదం తర్వాత వారి కుటుంబం ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న విషయాలు వారి మాటల్లో వివరించారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించే విధంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం ఎస్సై సురేష్, భూపాలపట్నం, గడ్డంపల్లి, పొట్లపల్లి సర్పంచ్ లు ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# పోరాటాలు,త్యాగాలతో నిండిన చరిత్ర సిపిఐ ది

**కార్యవర్గ సమావేశంలో భద్రాద్రి జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని ప్రసంగించారు. 1925 డిసెంబర్ 26 న సిపిఐ పార్టీ ఆవిర్భవించిందన్నారు. నాటి నుండి నేటి వరకు పోరాటాలు,త్యాగాలతో నిండిన చరిత్ర సిపిఐ పార్టీ దని సాబీర్ పాషా పేర్కొన్నారు. వెట్టి చాకిరి నుండి కార్మిక కర్షకులను విముక్తి చేయడానికి సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహించిందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి,ప్రధాని నరేంద్ర మోడీ దేశ సంపదను,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టి దేశ ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. పేద ప్రజల పక్షాన సిపిఐ పార్టీ నిలబడి సమస్యల పరిష్కార కోసం ముందుంటుందన్నారు. గత పోరాటాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై రెట్టించిన ఉత్సాహంతో ఉద్యమాలు నిర్వహిస్తామని సాబీర్ పాషా తెలిపారు. ఈ నెల 18న ఖమ్మం పట్టణంలో జరగనున్న సిపిఐ వందేళ్ల ఉత్సవాల ముగింపు సభతో సిపిఐ పార్టీ శ్రేణులతో ఖమ్మం పట్టణం ఎరుపుమయం కానుందని,వందేళ్ల ముగింపు ఉత్సవ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్,సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా,యలంకి మధు, గుడిమెట్ల సీతయ్య, సిరిపురపు వెంకటేశ్వర్లు,కిలారి ముత్యాలు, చెరుకుమల్లి రాజేశ్వరరావు, కత్తి గోపి,కంచర్ల రాఘవేంద్రరావు, యలమది సాయి కృష్ణా, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ చదువులపై దృష్టి సారించండి

**డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి**

చర్ల, సూర్య( మేజర్ న్యూస్): విద్య పేదల జీవితాలలో వెలుగులను నింపుతాయని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థితికి చేరుకోవాలని భద్రాచలం డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోరా పెద్దిరెడ్డి అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు ఆనంద భాస్కర్ జన్మదినం పురస్కరించుకొని ఆయన రాజకీయ శిష్యుడు పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు 75 కేజీల బియ్యం, అంబేద్కర్ నగర్ కు చెందిన మానసిక వికలాంగురాలి కుటుంబానికి 25 కేజీల బియ్యం వితరణగా అందచేసారు. అంబేద్కర్ నగర్ కు చెందిన కెంబసర్తి వెంకట్, సారమ్మల కుమార్తె శ్రీమహాలక్ష్మి పుట్టుకతో మెదడులో లోపంతో శారీరక ఎదుగుదల సరిగా లేక మంచానికే పరిమితమైన విషయం తెలుసుకుని తన గురువు జన్మదినం సందర్భంగా వితరణను అందించానని, శ్రీమహాలక్ష్మి




కి వైద్య పరంగా సహాయం చేసేందుకు తమ టీమ్ సిద్ధమని తెలిపారు. కొమరం భీం విద్యార్థి నిలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తన గురువు జన్మదినం సందర్భంగా ఆదివాసీ విద్యార్థులకు వితరణను అందించడం తనకు అమితమైన సంతోషాన్నిచ్చిందన్నారు. మారుమూల గ్రామాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు వసతి కల్పించి వారి ఉన్నతికి వనవాసీ కళ్యాణ పరిషత్ కృషిచేయడం అభినందనీయమని అన్నారు. ఇక ముందు కూడా సంస్థకు తన శక్తిమేర సహాయ సహకారాలను అందజేస్తానని అన్నారు. విద్యార్థుల జీవితాలు చదువుల ద్వారానే బాగు పడతాయని అన్నారు. నేటి సమాజంలో ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థితిలో ఉన్న పేదవారి ఉదాహరణలు ఉన్నాయని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ గిరిజనులలోని నిరుపేదలకు ప్రయోజనం కలిగించేందుకు వనవాసీ ఏర్పడ్డదని తెలిపారు. వారి అభ్యున్నతికి కృషి చేస్తూ జీవితాలలో మార్పు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తోందని వెల్లడించారు. గిరిజన విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది సమాజానికి ఉపయోగపడేలా తయారు చేయడమే సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. సంస్థ ప్రభుత్వాల నుండి ఎటువంటి సహాయ సహకారాలను తీసుకోదని, కేవలం దాతల సహకారంతోనే నడుస్తుందని స్పష్టం చేసారు. ఇంతటి మహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థకు వెన్నుదన్నుగా నిలిచేందుకు మరింత మంది దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థుల చదువులకు వెన్నుదన్నుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయం అధ్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటీ సభ్యులు శివరాజు కిషోర్, లవన్ కుమార్ రెడ్డి, మద్ది లక్ష్మీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ సభను జయప్రదం చేయాలి

**– సింగరేణి కాలనీ ఇస్ వర్కర్స్ యూనియన్ నేత "మిరియాల"**

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశ గడ్డపై ఆవిర్భవించి పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే శత జయంతి ఉత్సవాల్లో సింగరేణి కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సింగరేణి కార్పొరేట్ ఏరియా సెంట్రల్ వర్క్ షాప్ లో జరిగిన గేట్ మీటింగ్లో పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీకి ఏఐటీయూసీ యూనియన్ కి ఉన్నటువంటి




సంబంధాన్ని ఆయన వివరించడం జరిగింది. ఇంకా కార్మికులకు సమస్యలు వచ్చినప్పుడు ఎర్రజెండా యూనియన్ పార్టీ ముందు ఉండి ఆ సమస్యను పరిష్కరిస్తాయని వారు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇటువంటి ఎర్రజెండా పార్టీలను మనం కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు మేలు చేసిన వారమైతామని పేర్కొన్నారు. ఈనెల 18 వ తారీఖున జరగబోయేటువంటి సభకు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ఈనెల 18వ తారీకు ఉదయం 11.30 గంటల కు మన శేషగిరి భవన్ నుంచి ఖమ్మం కు బస్సు బయలుదేరుతుందని,దీని గమనించి కార్మికులు సకాలంలో బస్సు వద్దకు చేరుకొని ఖమ్మం కి రాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగా వెంకట్, బ్రాంచ్ సెక్రటరీ రమణమూర్తి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ రాము గారు సెంట్రల్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ నరేష్, అద్దెజర్ల రాజేశ్వరరావు, రవీందర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ వల్లూటి ప్రశాంత్, నరసింహ, శ్యామ్, శశికిరణ్, మొల్గర విజయ్, పి శ్రీనివాస్, కార్మికులు యూనియన్ ప్రతినిధులు డిఎల్ఆర్లు అప్రెంటీసులు పాల్గొనడం జరిగింది.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొనాలి

**– కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– ఏఐటీయూసీ పిలుపు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) =ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం,కార్మికుల హక్కుల కోసం, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే. డబ్బ్యూ కిష్టాఫర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు కొత్తగూడెం



కార్పొరేట్ పరిధిలోని బిల్డింగ్ ఆఫీస్, హెడ్ ఆఫీస్, మెయిన్ వర్క్ షాప్, నర్స క్వార్టర్స్ తదితర పని ప్రదేశాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని,ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి వేస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు పరచి పెట్టుబడిదారులకు అనుకూలంగా లేబర్ కోడులను తీసుకువచ్చి పని గంటలు పెంచడం,హక్కులను హరించడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. భవిష్యత్తు పోరాటాలకి ఈ సభలు దోహద పడతాయని అన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం చంద్రశేఖర్, సిహెచ్ శ్రీను, సుభద్ర, వినోద, అనసూర్య, లక్ష్మి, వెంకన్న, శంకర్, రమణ, అప్పారావు, లక్ష్మి, సుశాంత్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కాచనపల్లి సర్పంచ్ కు ఘన సన్మానం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– కాచనపల్లి సర్పంచ్ జర్పుల కిషన్ ను జగ్గు తండా యూత్ కమిటీ సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ కమిటీ లీడర్ మంగీలాల్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ఇల్లందు మండలం మర్రిగూడెం లో జరిగిన మండల స్థాయి కబడ్డీ క్రీడలలో జగ్గుతండా జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బహుమతిని సొంతం చేసుకున్నదని తమ జట్టుకు చేదోడు వాదోడుగా నిలిచిన కాచనపల్లి సర్పంచ్ జర్పుల కిషన్ ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. భవిష్యత్తులో తమ సర్పంచ్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జిల్లా, రాష్ట్రస్థాయికి ఎదిగే వరకు తన వంతు పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు నవీన్, అబ్రహం, శ్రీరామ్, సంతోష్, అరుణ్, చిరంజీవి, ప్రేమ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) కాచనపల్లి సర్పంచ్ జర్పుల కిషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందుండాలని అన్నారు. గ్రామపంచాయతీ లోని గ్రామాల అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూణెం అశోక్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పూణెం రంగన్న, శేఖర్, చిరంజీవి, లాజర్, రామ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు మధిరలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకముగా కలుసుకొని సంక్రాంతి పండుగ శుభదినాన వారికి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేసిన కార్యక్రమములో , తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వై .వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ ఎస్. సీతారామరెడ్డి, ట్రెజరర్ ఎస్. రామచందర్, కే.టీ.పీ.ఎస్ సెవెంత్ స్టేజ్ జోనల్ సెక్రెటరీ డి. శ్యామసుందర్రావు పాల్గొన్నారు.



## నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు... జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### సీఎం పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్





ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్.....నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.జిల్లా ఇంచార్జి కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనపై అధికారిక సమాచారం, మినెట్ టు మినెట్ షెడ్యూల్ వచ్చే లోపు అవసరమైన సన్నద్ధత ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. జనవరి 18న ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి మద్దులపల్లి హెలిప్యాడ్ లో ల్యాండ్ అయి జెఎన్టియు కళాశాల భవన నిర్మాణానికి, మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ కు శంకుస్థాపనలు, నూతన మార్కెట్ యార్డు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కూసుమంచి 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పైలాన్ ల ఆవిష్కరణ, అనంతరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు జరగాలని, ముఖ్యమంత్రి కాన్వాయ్ లో వినియోగించే వాహనాలను ముందస్తుగానే చెక్ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలలో పూర్తి బందోబస్తు ఉండాలని, అవసరమైన అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నర్సింగ్ కళాశాల, సర్దార్ పటేల్ స్టేడియం వద్ద హెలీ ప్యాడ్ ను డిజిసిఏ స్టాండర్డ్ ప్రకారం ఏర్పాటు చేయాలని, అక్కడ ఫైర్ వాహనం సిద్ధంగా ఉంచాలని అన్నారు. జిల్లాలోని సీనియర్ వైద్యులతో కూడిన బృందాన్ని ప్రోటోకాల్ ప్రకారం 108 వాహనంతో సహా ముఖ్యమంత్రి కాన్వాయ్ లో సిద్ధం చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న అతిథి గృహాలను పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచాలని, ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నాణ్యమైన స్నాక్స్ అందజేయాలని, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సర్టిఫై చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విధులు నిర్వహించే అధికారులకు ప్రత్యేకమైన ఐడి కార్డులు అందించాలని, మీడియాతో సమన్వయం చేసుకుంటూ మంచి కవరేజ్ వచ్చే విధంగా చూడాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి బ్రీఫ్ నోట్స్ శాఖల వారిగా అధికారులు తయారు చేసి సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# పండుగ పూట రోడ్డు ప్రమాదాలు

### వేరువేరు ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు. ఒకరు మృతి. ఇద్దరికి తీవ్ర గాయాలు.





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

రోడ్డు ప్రమాదంలో పెనుబల్లి గ్రామానికి చెందిన మారుతి నారాయణ (70) వృద్ధుడు మృతి చెందాడు. పెనుబల్లి మండలంలో శుక్రవారం జరిగిన వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృత్యువాత చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామం వద్ద శుక్రవారం ఉదయం గుర్తు తెలియని కాంటైనర్ వాహనం బైక్ ని ఢీ కొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరికి స్వల్ప గాయాలు కాగా మరో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన పెనుబల్లి గ్రామానికి చెందిన మారుతి నారాయణగా గుర్తించారు. సత్తుపల్లిలో తన కుమార్తె వద్దకు వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన నారాయణను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ప్రాథమిక వైద్యం చేసి అరగంటసేపు పైగా సిపిఆర్ చేసి ప్రయత్నించిన ఫలితం దక్క లేదు. నారాయణ మృతితో పెనుబల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తుమ్మలపల్లి గ్రామ శివారులో వియ్యం బంజర వైపు వస్తున్న కారుని ఎదురుగా బైక్ ఢీకొట్టడంతో బైక్ పై వెళుతున్న మండాల పాడు గ్రామానికి చెందిన సన్నల మారేశ్వరరావుకి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలికి చేరుకున్న వియం బంజర్ పోలీసులు పోలీసు వాహనంలో ఉటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలపై వియ్యం బంజర ఎస్సై కే వెంకటేష్ ఘటన స్థలాలను పరిశీలించి విచారణ చేపట్టారు.

ఏపీలో పెనుబల్లి వాసులకు రోడ్డు ప్రమాదం

ఏపీ రాష్ట్రం కృష్ణాజిల్లాలోని చనుబండ గ్రామం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుబల్లి గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలక బత్తుల చెన్నారావుకి తీవ్ర గాయాలు అయ్యాయి. సంక్రాంతి పండుగ రోజున బైక్ పై విస్సన్నపేట వెళ్లి పెనుబల్లి గ్రామానికి తిరుగు ప్రయాణంలో చనుబండ వద్ద బైక్ ని కారు ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న చిలక బత్తుల చెన్నారావు, మరో వ్యక్తి జిల్లెల్ల నరసింహ స్వామికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో ప్రథమ చికిత్స అనంతరం గాయపడిన ఇరువురిని ఖమ్మం తరలించారు.



# సంక్రాంతికి శతాధిక వృద్ధుడి సంబరం

**చిందులేసిన శతాధిక వృద్ధుడు నాయక్**

**నాలుగు తరాలతో కలిసి సంక్రాంతి సంబరాలు**

**నడయాడే దైవాలు శతాధిక వృద్ధులు**





ఎనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... శతాధిక వృద్ధులు దైవంతో సమానం. వారిని నడయాడే దైవంగా భావించే సంప్రదాయం భారతీయ సంప్రదాయం. అలాంటి సంప్రదాయాన్ని అనుసరిస్తూ తన కుటుంబ సభ్యుల పూజలందుకున్నాడు శతాధిక వృద్ధుడు తేజవత్ నాయక్. సంక్రాంతి పండుగ సందర్భంగా కొడుకులు, కోడళ్ళు, కూతుర్లు, అల్లుళ్లు, మనుమళ్ళు మనమరాలు, ముని మనవాళ్లు మనమరాళ్ళతో కలిసి శతాధిక వృద్ధుడు భూక్యా నాయక్ (101) సంక్రాంతి సంబరాలలో ఉత్సాహంగా చిందులేసాడు. శతాధిక వృద్ధుడు తేజవత్ నాయక్ కుటుంబాలు మొత్తం ఒకచోట చేరి ఆ నడయాడే దైవంగా ఆయన కాళ్లు కడిగి నెత్తిన చల్లుకుని పట్టు వస్త్రాలు, కానుకలు సమర్పించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామం బీసీ కాలనీకి చెందిన పెనుబల్లి మాజీ సర్పంచ్ తేజవత్ తావు నాయక్ తండ్రి తేజవత్ నాయక్ కి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలోకి అడుగుపెట్టాడు. ఆయనకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం కాగా.. కుమారులు గోగా నాయక్, తావు నాయక్, చందు నాయక్, రాంబాబు నాయక్, పంతులు నాయక్, కోడళ్ళు లక్ష్మీ, రాములమ్మ, రుక్మిణి, లలిత, శిరీష, ఉన్నారు. కుమారులు కుమార్తెల సంతానంగా 22 మంది మనుమళ్లు, 16 మంది మనవరాల్లు, 9 మంది మినిమనవళ్ళు, పదిమంది ముని మనవరాలు మొత్తం 75 మంది పైగా కుటుంబ సభ్యులు ఆయా ప్రాంతాల నుండి పెనుబల్లి గృహంలో ఒక్కచోట చేరి సంక్రాంతి సంబరాలను శతాధిక వృద్ధుడి సమక్షంలో ఘనంగా జరిపారు. 100 సంవత్సరాలు పైబడిన నాయక్ కొడుకు, కోడళ్ళు, మనమల్లు, మనుమరాలు, మునిమనవళ్ళతో కలిసి ఉల్లాసంగా, ఉత్సాహంగా సంక్రాంతి సంబరాల్లో గడిపారు. ఇలాగే ఆరోగ్యంగా, ఆనందంగా మరి కొన్ని సంవత్సరాల పాటు తమ మధ్య ఉండాలని కుటుంబ సభ్యులు కోరుకుటూ పుష్పాభిషేకాలతో ఘనంగా సన్మానించారు.

### బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... బీసీల ఐక్యంతో రాజ్యాధికారం సాధించాలని బీసీల రాజ్యాధికార సంక్షేమం కోసం నిరంతరం పోరాటం సాగించాలని మాజీ శాసనసభ్యులు వంగా సుబ్బారావు అన్నారు. మాజీ శాసనసభ్యులను బిసి సమైక్య జాతీయ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. పెనుబల్లి మండలం వంగ ముత్యాల బంజర్ గ్రామానికి చెందిన మాజీ శాసనసభ్యులు వయోవృద్ధులు వంగ సుబ్బారావును బీసీ సమైక్య జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం కలిసి ఆయనతో ముచ్చటించారు. ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి ఆరోగ్యంతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. బీసీలు ఏకం కావాలని, విద్య, రాజకీయ రంగాలలో రాణించాలని అందుకు నిరంతరం పోరాటం సాగించాలని వంగ సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి వెంకటేశ్వరరావు, మల్లెల శ్రీనివాసరావు, బజ్జూరి నాగేశ్వరరావు, వేములు వెంకటేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలకు "సై"

**స్థిరమైన క్రీడా వ్యవస్థను నిర్మించే లక్ష్యం...**
**ప్రారంభం కానున్న సిఎం కప్ క్రీడాపోటీలు**
**క్రీడాకారులకు స్వాగతం పలుకుతున్న ప్రభుత్వం**
**గ్రామ స్థాయి నుండి**
**రాష్ట్ర స్థాయి వరకు క్రీడల పోటీలు.**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

గ్రామ స్థాయి నుండి క్రీడా ప్రతిభను వెలికి తీసి స్థిరమైన క్రీడా వ్యవస్థను నిర్మించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు సీఎం కప్ అథ్లెటిక్స్, క్రీడా పోటీల నిర్వహణకు అధికారులు సన్నద్ధమయ్యారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని సీఎం కప్ విజయవంతం చేయాలని పెనుబల్లి మండల తాసిల్దార్ భూక్యా వీరభద్ర నాయక్ పిలుపునిచ్చారు. గ్రామస్థాయి, మండలం మున్సిపాలిటీ, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి ముఖ్యమంత్రి కప్ 2026 క్రీడలు జనవరి ఫిబ్రవరి నెలలో నిర్వహించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర యూత్ అడ్వాన్స్మెంట్ టూరిజం అండ్ కల్చర్ క్రీడల విభాగం ముఖ్యమంత్రి కప్ 2026 రెండవ ఎడిషన్ నిర్వహణకు రాష్ట్ర క్రీడా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో బీడీలు ఎంఈఓ లు సన్నద్ధం కావాలని ఆదేశాలు జారీ చేశారు.

గ్రామపంచాయతీ స్థాయిలో జనవరి 17 నుండి 22 తేదీ వరకు అథ్లెటిక్స్, కోకో, ఫుట్బాల్, వాలీబాల్, కబడ్డీ, యోగ, క్రీడా పోటీలు జరగనున్నాయి.

**మండలం రూరల్, జోనల్ అండ్ మున్సిపాలిటీ స్థాయిలో**

అథ్లెటిక్స్, కబడి, కోకో, ఫుట్బాల్, వాలీబాల్, యోగ, చెస్, కరాటే వంటి క్రీడల్లో క్రీడా పోటీలు మండల మున్సిపాలిటీ జోనల్ స్థాయి క్రీడా పోటీలు జనవరి 28 నుండి 31 వరకు నిర్వహించనున్నారు.

నియోజకవర్గ, జిల్లా రాష్ట్రస్థాయిలో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ఫిబ్రవరి 03నుండి 05 వరకు అథలిటిక్స్, ఫుట్బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగ, క్యారం, చెస్, కరాటే, బ్యాడ్మింటన్, బేస్బాల్, బాస్కెట్బాల్, బాక్సింగ్, సైకిల్, హ్యాండ్ బాల్, జూడో, కిక్ బాక్సింగ్, నెట్ బాల్, స్విమ్మింగ్, రిస్లింగ్, వుషు, క్రీడలను నిర్వహిస్తారు. అలాగే ఫిబ్రవరి 9 నుండి 12 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 20 నుండి 23వ తేదీల వరకు రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గ స్థాయిలోని క్రీడలతోపాటు అదనంగా బాల్ బ్యాట్మెంటన్, జమునాస్టిక్స్, హాకీ, పవర్ లిఫ్టింగ్ క్రీడా పోటీలను జిల్లా రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వీర భద్ర నాయక్, ఎంఈఒ, ఎస్ ఐ కె. వెంకటేష్ లు తెలియజేశారు. ఈ క్రీడా పోటీలలో బాలికలు, బాలుర విభాగలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వయసుతో నిమిత్తం లేకుండా ఇతరులు కూడా ఈ క్రీడలలో పాల్గొనవచ్చని తెలిపారు. గ్రామ, మండలం, జోనల్,జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహణకు రెవిన్యూ, పోలీస్, విద్యాశాఖ, క్రీడా శాఖ అధికారుల పర్యవేక్షణలో క్రీడాకారులకు అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలియజేశారు.

## మంత్రి తుమ్మలను కలిసిన గోగినేని రమేష్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

సంక్రాంతి పండుగని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, తుమ్మల యుగంధర్ ని విఎం బంజర కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గోగినేని రమేష్ మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం మంత్రి తుమ్మల గండుగలపల్లి విచ్చేసిన సందర్భంలో మంత్రి తుమ్మలను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలోని గ్రామ సమస్యలను మంత్రి తుమ్మలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ..

**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**





సింగరేణిటకారేపల్లి జనవరి 15ఉః సింగరేణి మండలంలోని పాత కమలాపురం గ్రామపంచాయతీలో ఉన్న శ్రీ ఆంజనేయ ఘనంగా పూజలు చేసి జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ లను నున్న నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కొత్త వెంకట్ చౌదరి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించిన పాత కమలాపురం సర్పంచ్ తేజవాత్ బాబురావు పాత కమలాపురం యూత్ ఫోర్స్ గ్రామ పెద్దలు సీనియర్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ ధారావత్ పాండ్యా నాయక్ భూక్యా రవి తెలుగుదేశం పార్టీ పాత కమలాపురం గ్రామపంచాయతీ అధ్యక్షులు కొత్త తిరుపతయ్య 3వ వార్డు భానోత్ రాంబాబు తోటకూరి తిరుపతయ్య కొల్లి తిరుపతయ్య శ్రీరాముల నాగేశ్వరరావు కోటేష్ కాటిని రామారావు కోడిమల్ల వెంకన్న కాటిని సురేష్ అంజయ్య పీకేపి యూత్ ఫోర్స్ ఎన్టీఆర్ సేవాసమితి మెంబర్స్ నరేష్ లక్ష్మీనారాయణవేణు శ్రావణ్ ఉమేష్ బాబు నందు అరవింద్అజ్జు ప్రదీప్ రాజ్ జగన్ పవన్ ఆనంద్ బాబు సాయి శరత్ అశోక్ నవీన్ కొత్త కమలాపురం పంచాయతీ చాగంటి నరేష్ రేపాల సాయి ఎన్టీఆర్ అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రంగుల మయంగా దేవస్థానం ప్రాంగణం

**భాగ్యనగర్ గ్రామంలో తాడు లాగుడాటలో హోరెత్తిన హుషారు.**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణిటకారేపల్లి జనవరి 16ఉఃమండలంలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోగల సామ్య తండా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణమునందు దేవస్థాన ఆలయ చైర్మన్ ధరావత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ భానోత్ హీరాలాల్,రెండో వార్డు సభ్యులు లకావత్ సుమ అప్పారావు,మూడో వార్డు సభ్యులు పద్మ వెంకన్న గార్ల సహకారంతో ఘనంగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగ్గుల పోటీ విజేతలను ప్రకటించడానికి కారేపల్లి మండల మీడియా మిత్రులు వచ్చి విజేతలను ప్రకటించారు.అనంతరం గ్రామస్తులు సంక్రాంతి పండుగ సందర్భంగా తాడు లాగుట ఆటలో ఉత్సాహంగా పాల్గొంటూ సంక్రాంతి సంబరాలను గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలను ఇలాగే కొనసాగించాలని గ్రామస్తులు ఇదే తరహాలో పాల్గొంటూ ఏ పండగ వచ్చిన అలాగనే జరుపుకోవాలని తెలిపారు.అలాగే ముగ్గుల పోటీ విజేతలుగా నిలిచినటువంటి వారిని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గౌరవ ముఖ్య అతిథులుగా వచ్చిన వారు అందించారు అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మూడో వార్డు సభ్యురాలు గుగులోత్ పద్మ వెంకన్న సహకారంతో బహుమతులను అందజేశారు.అనంతరం స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో పాటు అలయ చైర్మన్,గ్రామ పెద్దలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్,జర్నలిస్టులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాసరావు, కమిటీ గౌరవాధ్యక్షులు భూక్య సక్రియ, గ్రామ పెద్దలు బానోత్ రాందాస్, కమిటీ సభ్యులు గుగులోత్ రమేష్, నూనావత్ నాగేష్, బానోతు సుమ, గ్రామ మహిళలు పెద్దలు యువతీ యువకులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి బాసట నిలవాలి

**కొత్తగా గెలిచిన సర్పంచ్‌లకు పూర్వవిద్యార్థుల సన్మానం...**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణిటకారేపల్లి జనవరి 16ఉఃమండల పరిధిలోని విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు బాసటగా నిలవాలని పూర్వవిద్యార్థుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు.శుక్రవారం సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, పాటిమీదగుంపు, నానునగర్‌తండా సర్పంచ్ లు కోరం కోటమ్మ,మాలోత్ లలిత,గుగులోత్ సుజాత,మాలోత్ విజయకుమారి లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరితో పాటు పూర్వ విద్యార్థులలో ఎస్సైగా పని చేస్తున్న సీఐగా పదోన్నతి పొందిన పోతుల శ్రీధర్‌ను సత్కరించారు. ఈసందర్బంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ... బాజుమల్లాయిగూడెం హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు,అవసరమైన అన్ని మౌళిక వసతుల కల్పనకు శాయశక్తులా కఅషి చేస్తామన్నారు.గ్రామాల్లో కుటుంబ నిర్వహణకు పిల్లలను పనికి తీసుకెళ్తున్నారని, దాని వలన పిల్లల భవిష్యత్తును నాశనం అవుతుందని,చట్ట ప్రకారం నేరమవుతున్నారు.పిల్లల చదవు,ప్రవర్తనపై తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు.అందరి సహకారంతో గ్రామాభివృద్ధి,విద్యాభివృద్ధికి పాటుపడతామని సర్పంచ్‌లు హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూక్యా హాస్మీ, పోతుల శ్రీధర్,వేల్పుల ధన రాజు, గుర్రం హరినాథ్,సిలివేరు రమేష్,గుజ్జర్లపూడి మాధవరావు, జ్యోతుల సోమయ్య, తాటికొండ రాణి,పాటి కిష్టయ్య, మంద అమఅతరావు, దుద్దుకూరి సుమంత్, కల్లోజి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.



## ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణిటకారేపల్లి జనవరి 16ఉః మండలంలోని ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం కారేపల్లి మండల మాణిక్యారంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అమరజీవి కామ్రేడ్ రేపాకుల లాలయ్య స్మారకంగా ముగ్గులు, తాడులాగుడు,చెంచా ఆట,కుర్చీ ఆట వంటి క్రీడలను నిర్వహించారు.పోటీల ప్రారంభ సూచికంగా ఐద్వా,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,డివైఎఫ్ఐ జెండాలను ఎగరవేసినారు.ఈసందర్భంగా ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈనెల 25 నుండి 28 తేదిలలో ఐద్వా 14 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. మహిళల హక్కుల, సమస్యలపై ఐద్వా నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు.ఈ సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు తమ శక్తిని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో నాయకులు కరపటి సీతారాములు,వడ్డూరి వీరబాబు,పోతర్ల నాగేశ్వరరావు,మేకల స్వరూపరాణి,టాకూరి లక్ష్మి,లావణ్య,మౌనిక, వార్డు మెంబర్లు అజ్మీర జ్యోతి, భూక్యా విజయ గ్రామ పెద్దలు మేకల వీరన్న, ఈధర చలపతిరావు,రేపాకుల వీరభద్రం,భూసరాజు రామకఅష్ణ ,శ్రీను, జ్యోతిబాస్,అశోక్, రమేష్, రవి, లింగయ్య, ప్రదీప్,వెంకటేష్, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



# కుర్నవల్లిలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు

లోగిళ్లలో వెలిసిన రంగుల హరివిల్లు
భోగభాగ్యాల భోగిమంటలు
దూడు బసవన్నల దీవెనలు
భారీ స్థాయిలో ముగ్గుల పోటీలు
జనసంద్రంగా మారిన బొడ్రాయి సెంటర్









తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- చలిని తరిమికొట్టే బోగి మంటలు,ఆ మంటల్లో చిన్నారులు ఆవు పేడతో చేసిన బోగి పిడతలను వేయడం,హరిదాసుల కీర్తనలు,డూడూ బసవన్నల దీవెనలు..!ఇంటి ముందు అందమైన రంగవల్లులు,గొబ్బెమ్మలు..! వేకువజామునే జంగమదేవరల జేగంటలు,ఢమరుక నాదాలు..! అక్కడక్కడా పిట్టలదొరల బడాయి మాటలతో.. కుర్నవల్లి గ్రామం సంక్రాంతి పండుగకు సరికొత్త శోభతో విరాజిల్లింది. ముఖ్యంగా ప్రవాస భారతీయుడు సహకారంతో గ్రామంలోని యువత ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిర్వహించిన రంగుల హరివిల్లు కుర్నవల్లి వాకిళ్లను ఆవహించినట్టు...ఆ ఇంద్రధనస్సు నింగి నుంచి నేలకు దిగి ముంగిలి లో ముగ్గైనట్టు.. కుర్నవల్లి సంక్రాంతి వేడుకలతో సంబరం చేసుకుంది.ప్రవాస భారతీయుడు శీలం నరేందర్ రెడ్డి, స్వప్న దంపతుల సహకారంతో గ్రామంలోని బొడ్రాయి సెంటర్,వేంకటాచలపతి దేవస్థాన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది.చిన్న పెద్ద,ఆడబిడ్డలు,కొత్త కోడళ్ళు అనే తేడా లేకుండా ఊరుమ్మడి ఆడపడుచులు తమ సృజనాత్మకతకు పదును పెట్టి నింగిలో చుక్కలు నేలను తాకి,మెరుపు తీగలను మలుచుకొని ముగ్గైనట్టు,ఆడపడుచుల చేతులలో ముగ్గులు ముద్దబంతి పువ్వులా మెరిసినాయి.సుమారు 120 పైగా అద్దుకున్న అందాలు సంప్రదాయానికి ప్రతీకలుగా నిలిచి,సమైక్యతా రాగాన్ని వినిపించాయి.నిస్వార్థ భావాన్ని తడిమి లేపాయి.గ్రామీణ వాతావరణాన్ని,శ్రామిక సౌందర్య వాతావరణాన్ని పులుముకొని,పులకరించాయినింగిన తారజువ్వలై,నేలన తారలై అందాల హరివిల్లులై ముంగిలి ముద్దాడినవి.సంధ్య వేళలో జరిగిన ఈ వర్ణ వాదనలకు సరిజోడు తేల్చడానికి సాధ్యం కాని పోటీ పడింది.ఈ ముగ్గులపోటీని యావన్మంది తిలకించి ముగ్ధులయ్యారు.కాగా ఈ పోటీలో విజేతలను ఎంపిక చేసేందుకు ముగ్గురు న్యాయవాదులు,ఇద్దరు ఉపాధ్యాయులు తన కౌశలాన్ని ప్రదర్శించాల్సి వచ్చింది.ప్రతి ముగ్గుని విశ్లేషించి,ఆఖరుకు పది ముగ్గులను ఎంపిక చేసి,వాటిలో ప్రథమ స్థానంలో ఉన్న ఐదు ముగ్గులను ప్రకటించారు.విజేతలకు న్యాయనిర్ణేతల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన వాటిలో హై కోర్టు న్యాయవాది అయితగాని జనార్దన్,జిల్లా కోర్టు న్యాయవాదులు కోటేరు స్పందన రెడ్డి,మౌనిక ప్రభుత్వ కళాశాల ఉపన్యాసకురాళ్ళు కాటినేని దుర్గ,ధారా ప్రమీల ఉన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## మిత్రుని పుట్టినరోజు వేడుకలు




**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్** ఖమ్మం జిల్లా సీనియర్ నాయకుడు పొదిల రవికుమార్ ఆత్మీయ మిత్రుని పుట్టినరోజు వేడుకలు ఖమ్మం పొదిల రవి నివాసం నందు జరిగాయి.. కరీంనగర్ వాస్తవ్యులు ముద్దసాని ప్రదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈ రోజు ఉదయం ఆత్మీయుల మధ్య కేక్ కట్ చేపించి శాలువాలతో సత్కరించి ఆనందముగా జరిగింది.. పొదిల రవికుమార్ కుటుంబ సభ్యులు సన్నిహితుల మధ్య ఈ పుట్టినరోజు వేడుకలు జరిగాయి.. ఈ కార్యక్రమంలో పొదిల రవికుమార్, శెట్టి రంగారావు, బచ్చు మధు, కనకం రామకృష్ణ, చౌడం నరసింహారావు, బొమ్మిశెట్టి రమేష్, జి శ్రీదేవి,జి వి వి ఎల్ నరసింహారావు, సి హెచ్ విప్లవ్ కుమార్, తిరుమలశెట్టి జయప్రకాశ్ తదితరులు పాల్గొని ప్రదీప్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.

## క్రీడలతో మానసికొల్లాసం

.డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు షేక్ బషీరుద్దీన్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:ఖమ్మం రూరల్ క్రీడలతోనే మానసికొల్లాసం కలుగుతుందని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డివైయఫ్ఐ) రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు. మండలంలోని కాచిరాజు గూడెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రెడ్ స్టార్ యూత్,డివైయఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బషీరుద్దీన్ మాట్లాడుతూ...క్రీడల ద్వారానే సామాజిక చైతన్యం పెంపొందుతుందన్నారు. నేటి యువత దేశాభివృద్ధిలో భాగమై కుల,మత,ప్రాంత,భాషలకతీతంగా సమ సమాజ స్థాపనకై కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు,సర్పంచ్ మాలోతు హరి,మాజీ సర్పంచ్ అద్దంకి తిరుమలయ్య,వివిధ ప్రజాసంఘాల నాయకులు నంద్ర ప్రసాద్,పొన్నం వెంకటరమణ, మహంకాళి ఉప్పలయ్య,మాధవరావు,గోపి,పొన్నం రమేష్,యండ్లపల్లి హరీష్, షేక్ చాంద్ పాషా,యల్ది వెంకటరమణ,పొన్నం భాస్కరరావు, అడేపు లక్ష్మీ, నర్సయ్య,గురవయ్య,గడ్డం రామారావు,యాకుబ్ పాషా,కుక్కల సైదులు,వాసు తదితరులు పాల్గొన్నారు.

## వైరా టిడిపి కార్యకర్తల సమావేశం

వైరా సూర్య ఆర్ సి:-- వైరా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల గురించి కార్యకర్తలు అభిప్రాయాలు సేకరణ కోసం సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు కిలారు సురేందర్ మరియు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యుడు చెరుకూరు చలపతి.ముఖ్య అతిథులుగా పాల్గొనినారు. పట్టణ అధ్యక్షుడు కార్యదర్శులు బొల్లేపల్లి శ్రీనివాసరావు గుడ్ల నాగేశ్వరరావు. ఈ సమావేశం అధ్యక్ష వహించారు ఈ సమావేశానికి హాజరైన కార్యకర్తలు అభిప్రాయాలు తెలుసుకొని ఈ ఎన్నికల్లో. మున్సిపాలిటీ 20 వార్డు లో అభ్యర్థులను నిలిపి ఎన్నికల్లో ముందుకు పోవాలని కలిసి వచ్చే పార్టీల్లో పొత్తులు పెట్టుకొని ఎన్నికలకు ఎదుర్కొనాలని తెలిపారు ఈ సమావేశంలో వైరా మాజీ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు.పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడుగా పోరాడాలని ఎటువంటిప్రలోభాలకు . లొంగవద్దని పార్టీ..యే .దైవంగా భావించి ఎన్నికలు అయ్యే వరకు నిరంతరం పార్టీ కోసం పాటుపడాలని చెప్పారు అనంతరం పట్టణ అధ్యక్షులు సమావేశానికి విచ్చేసిన . ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు మందడపు మసూదనరావు .వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మోత్కూరు వెంకటేశ్వరరావు . సూర్యదేవర వెంకటకృష్ణ .పట్టణ ఉపాధ్యక్షులు పమ్మి అర్జున్ రావు. బోడిపూడి మురళి చింతల శ్రీనివాసరావు తెలుగు మహిళా కార్యదర్శి కొండబోతి లింగమ్మ. రాణి .మద్దినేని రామారావుసీ హెచ్.కాంతారావు .కొండలరావు. ఉయ్యూరు అప్పారావు. సత్తి శ్రీనివాస్ రెడ్డి. వెంకటప్పలు .సత్యం దినేష్ చెన్నయ్య .కృష్ణయ్య. చావ బుచ్చయ్య.పాసంగలపాటి శ్యాంసుందర్ .కాకర్ల కొండయ్య .కట్ట నరసింహారావు.గడ్డం ధర్మారావు. దోనపూడి సురేందర్ .పరుచూరి రాము.అంజీరావు పాల్గొన్నారు



## విద్య ద్వారా ప్రగతి సాధ్యం...నాగేశ్వరావు

-- విద్యార్థులను సన్మానించిన గ్రామ పెద్దలు
-- వ్యాసరచనలో గెలుపొందిన వారికి బహుమతులు..



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) ఉన్నతమైన ఉద్యోగులలో ఉన్నా వారి సూచనలతొ గ్రామ ప్రగతి సాధ్యమవుతుందని,వారిని స్ఫూర్తిని తీసుకొని విద్యార్థులు ముందుకుపోవాలని సర్పంచ్ సవల్ల నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామంలో సామాజిక సేవా కార్యకర్త దునుకు వేలాద్రి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం వ్యాసరచనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని సొసైటీ డైరెక్టర్ పొట్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం రాత్రి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సవరణ నాగేశ్వరరావు హాజరై వ్యాసరచనలు ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.వారి తో పాటు ఏం బీ బీ ఎస్ కౌన్సెలింగ్ సీటు సాధించి భూపాల్ పల్లి జిల్లాలో చదువుతున్న పగడాల.కార్తీక్, బి హెచ్ ఎం ఎస్(హోమియోపతి)హైద్రాబాద్ లో చదువుతున్న డేరంగుల.నవధీపికను గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ...ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన ప్రతి ఒక్కరూ ఉన్నతమైన స్థాయికి ఎదగాలన్న,కుటుంబం అభివృద్ధికావలన్న అది కేవలం విద్యతో మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు.అనుకున్న లక్ష్యం కోసం విద్యార్థులు ఏదైతే చదవాలనుకున్నారో క్రమ శిక్షణ కలిగి పట్టుదలతో ఇష్టపడి చదివితే సాధించవచ్చుని,ఉద్యోగం తోపాటు సమాజం పట్ల,సామాజిక కార్యమాలు అలవర్చుకొని ఎంతో కొంత సమాజ సేవ చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సవళ్ల ముత్తయ్య,సామాజిక సేవకార్యకర్తలు డాక్టర్ శ్రీను,గోపాల్ రావు,గ్రామ పాలకవర్గ సభ్యులు బండారు.వీరభద్రం,నరసింహారావు,జనార్ధన్,వెంకన్న,మంగమ్మ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఉపేద విద్యార్థులకు జాంబవవారసులం గ్రూపు చేయూత

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన నలుగురు పేద మెడిసిన్ విద్యార్థులు కోర్లకంటి హర్షిత, బొక్క వసంత్, గొడ్ల సంధ్యారాణి, మేడి నాగేశ్వరి లకు జాంబవవారసులం గ్రూపు సభ్యుల సహకారంతో వచ్చిన మొత్తాన్ని ఖమ్మం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) బొజ్జ.రామానుజం చేతుల మీదుగా ఒక్కొక్క విద్యార్థికి పదివేల రూపాయల చొప్పున అందజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ క్రాంతి రణదేవ్, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు వంగూరి ఆనందరావు తో పాటు గ్రూపు సభ్యులు బొజ్జ గంగన్న, మరికంటి కన్నారావు, చేకూరి చైతన్య, పరిమళ రాము, కోటపర్తి శ్రీకాంత్, కంచర్ల కర్ణాకర్, దేవరకొండ అంబేద్కర్, మంచాల సతీష్ లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మధిరను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే దిశగా మరో అడుగు

**మధిర ను వరద ముంపు నుండి కాపాడేందుకు రూ.140 కోట్లు మంజూరు అధికారులతో కలిసి ముంపు పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
మధిర మున్సిపాలిటీ రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా కీర్తి దిద్దటమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధిర మున్సిపాలిటీలు వరద నీటి ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రతిపాదించిన పనుల కోసం పట్టణ డెవలప్మెంట్ కొరకు 140 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తరలో జారీ చేసింది. ప్రతి ఇంటి నుంచి వచ్చే మురుగునీటిని తరలించేందుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో తాజాగా మంజూరైన భారీ నిధులతో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ నిధులతో మధిర మున్సిపాలిటీ వైరా నది ముంపు నుండి శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు భారీ రిటైనింగ్ వాల్ నిర్మాణం అలాగే ప్రస్తుతం ఉన్న వరద నీటి కాలువలు డిజైనింగ్ పనులు చేపట్టనున్నారు. పట్టణంలో వరదనీటిని మళ్లించేందుకు ఆర్వీఎం చర్చి రోడ్డు నుంచి సాయిబాబా ఆలయం వరకు రైల్వే అండర్ బ్రిడ్జి మీదుగా కొత్త వరద కాలువ నిర్మించనున్నారు. అలాగే ఆర్ అండ్ బి సబ్ డివిజన్ కార్యాలయం నుంచి శివాలయం వరకు రామాలయం నుంచి యాదవ బజార్ వరకు రైస్ మిల్ నుంచి డంపింగ్ యార్డ్ వరకు వ్యవసాయ మార్కెట్ నుంచి డంపింగ్ యార్డ్ వరకు ఇల్లందులపాడు నుండి మడపల్లి అంబారిపేట ప్రాంతాల్లో మరియు శివాలయం నుంచి రాయపట్నం బ్రిడ్జి వరకు మొత్తం వరద కాలువల నిర్మాణానికి 40 కోట్లు ఖర్చు చేయనున్నారు. మధిర మున్సిపాలిటీ వెంట ప్రవహిస్తున్న వైరా నది పొడవున భారీ రిటర్నింగ్ నిర్మాణం కోసం 65 కోట్ల రూపాయలు ఖర్చు అయినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న వరద కాలువల రీ డిజైనింగ్ కోసం 35 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. మధిర మున్సిపాలిటీలో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదించిన పనులపై ఉపముఖ్యమంత్రి గురువారం అధికారులతో కలిసి పరిస్థితులను పరిశీలించారు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చేపట్టనున్న రిటర్నింగ్ వాల్ నిర్మాణం పై ఇరిగేషన్ మున్సిపల్ అధికారులతో ఆయన చర్చించారు వర్షాకాలంలో వరద నీటి స్థాయి ఎంతవరకు వస్తుంది రిటర్నింగ్ వాల్ ఎంత ఎత్తు ఉండాలి అనే అంశంపై అధికారులు వివరాలు అడిగారు అలాగే మధిర నుంచి మడిపల్లి వరకు వైరా నదిపై బ్రిడ్జి నిర్మాణం కూడా సమీక్షించారు. ఈ నిర్మాణం సంబంధించిన శాస్త్రీయంగా సర్వే నిర్వహించాలని సూచించారు. రాజకీయ ఆలోచన కంటే టెక్నికల్ సర్వే ఆధారంగా ముందుకు వెళ్లాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హరి గల సంపత్ కుమార్ తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు సర్వేయర్ ఉషారాణి మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం సిపిఐ నాయకులు కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మిర్యాల వెంకటరమణ గుప్త కర్నాట రామారావు తలుపుల వెంకటేశ్వర్లు దేవిశెట్టి రంగా తోమాటి నవీన్ రెడ్డి మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు

# గోదావరిని దోచేస్తున్న బడా కాంట్రాక్టర్

**-సొసైటీ సభ్యులకు వేలు.. ఆయన జేబులోకి కోట్లు**
**- నకిలీ వే బిల్లులతో జీరో దందా**
**-రాష్ట్ర ఖజానాకు భారీగా గండి కొడుతున్న వైనం**
**-ఇసుక దోపిడీ పై అధికారులు దృష్టి సారించాలి.**
**-రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ**







మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) – మణుగూరు ఏరియా గోదావరి పరిసర ప్రాంతాల్లో ఇసుక వ్యాపారాన్ని అడ్డగోలుగా నిర్వహిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఒక బడా కాంట్రాక్టర్ దోచుకుంటున్నాడని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపణలు చేశారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా సదరు కాంట్రాక్టర్ సొసైటీ సభ్యుల పేర్లతో తనే పూర్తి ఇసుక వ్యాపారాన్ని నడిపిస్తున్నాడన్నారు. సొసైటీ సభ్యులకు “గుడ్‌విల్” పేరుతో కొద్దిపాటి సొమ్ము ఇచ్చి.. కోట్ల రూపాయల ఆదాయాన్ని తన జేబులో వేసుకుంటున్నాడని ఆరోపించారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీ పన్నును ఎగవేసి కోట్ల రూపాయల నష్టం కలిగించాడని, ఇది రాష్ట్ర ఖజానాకు తీవ్రమైన దెబ్బ అని పేర్కొన్నారు. సొంత లారీలు కలిగి ఉండడంతో బయట వ్యక్తుల పేర్లతో దొంగవే బిల్లులు సృష్టించి, ఆ లారీల ద్వారానే ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తూ అక్రమంగా కోట్లు సంపాదిస్తున్నాడని వివరించారు. ఈ దందాపై సంబంధిత మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. నిజాలు బయటపడితే ఈ అక్రమాల వెనుక ఉన్న పెద్దలందరి పేర్లు వెలుగులోకి వస్తాయని అన్నారు. పేద ప్రజల సహజ సంపద అయిన గోదావరి ఇసుకను దోచుకుంటున్న ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే రేణుక అక్షర మహిళా మండలి సభ్యులతో కలిసి ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమాలపై ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి, గత ఐదేళ్ల లావాదేవీలను ఆడిట్ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. గోదావరి ఎవరి సొంత ఆస్తి కాదు ప్రజల సంపద అని పేర్కొంటూ, ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు కోరి శ్యామల, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజ, సౌజన్య దాకూరి, తదితరులు పాల్గొన్నారు.

## అరుణ వర్ణం పరిశీలన

**– కామ్రేడ్స్కు కితాబిచ్చిన సిపిఐ జాతీయ కార్యదర్శి ప్రకాష్ బాబు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : సిపిఐ శతాబ్ది వేడుకలలో భాగంగా ఖమ్మం నగరం తో పాటు సిపిఐ గ్రామాలు ఎరుపెక్కిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ అరుణ వర్ణాన్ని పులుముకుంది. కాగా శుక్రవారం సిపిఐ జాతీయ కార్యదర్శి ప్రకాష్ బాబు , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ స్థాయిలో శతాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన తీరుపై సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తో పాటు కామ్రేడ్స్కు అభినందనలు తెలిపారు. అనంతరం అక్కడే ఓ టీ స్టాల్ లో తేనేటి విందును స్వీకరించి, బహిరంగ సభ విజయవంతానికి చేపట్టిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడే ఉన్న కార్యకర్తలతో ఆప్యాయంగా ముచ్చటించారు . ఈ సందర్భంగా ఏర్పాట్లలో ఓ చిన్నారి నిమగ్నమవడంపై లాల్ సలాం కామ్రేడ్ అంటూ అభినందించారు. ఇదిలా ఉండగా ఖమ్మం బైపాస్ రోడ్డు సిపిఐ జిల్లా కార్యాలయం నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు దాకా ఫ్లెక్సీలు, తోరణాల ఏర్పాటుపై వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, పుచ్చకాయల కమలాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, మున్సిపాలిటీ నాయకుడు దండి రంగారావు, డివిజన్ల సిపిఐ సెక్రటరీలు , కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండల అధ్యక్షుడిని పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఇటీవల అనారోగ్యానికి గురయ్యే హైదరాబాదులోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొంది మండల కేంద్రంలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆయనకు సూచించారు. ఆయన వెంట హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు, సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉపసర్పంచ్ మారగాని అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు, శివాలయం పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు దంపతులు,
నాయకులు బోయినపల్లి సుధాకర్ రావు, జంగాల శ్రీనివాసరావు, దోసపాటి రాంబాబు, బాణావత్ బీముడు, యాదాల వెంకటేశ్వర్లు, చల్ల పుల్లయ్య, వనమా శ్రీనివాసరావు, సుగ్గల నరసింహారావు, జవ్వాజి వీరభద్రం. అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు పోరాటలకు ప్రజలను సిద్ధం చేయటమే లక్ష్యంగా మహాసభలు

**జనవరి 18న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి... సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావుబి.**




చింతకాని సూర్య మేజర్ న్యూస్: వందేళ్ల సుదీర్ఘ పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు 2026 జనవరి 18న ఖమ్మంలో చారిత్రక సభ నిర్వహిస్తున్నట్లు సిపిఐ చింతకాని మండల కార్యదర్శి దూసరి గోపాలరావు పేర్కొన్నారు. శుక్రవారం చింతకాని లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 18న సాయంత్రం 3 గంటలకు డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాదిమందితో బహిరంగ నిర్వహిస్తున్నామని ఈ సభకు తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు తరలిరానున్నారు. నలభై దేశాల నుండి ప్రతినిధులతో పాటు జాతీయ కార్యదర్శి రాజా, సిపిఐ జాతీయ నాయకత్వంతో పాటు అన్ని రాష్ట్రాల కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, లక్షలాది మంది కార్యకర్తలు హాజరవుతున్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరవుతన్నారని చింతకాని మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు బస్సులు, ఆటోలు, ట్రాక్టర్లు అందుబాటులో ఉన్న వాహనాలతో భారీగా తరలిరానున్నారన్నారు.. రైతులు, మహిళలు, యువత, శ్రామిక కార్మికులు అన్ని వర్గాలు దండులా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వాసు, కరీముల్లా, సాయి, సందీప్ పాల్గొన్నారు.

## చింతమాల వారి వివాహ ఆహ్వానం



**ఖమ్మంటౌన్ సూర్య న్యూస్**

నూతన వధూవరులను దీవించి,ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు:- వాలబోయిన వెంకటేశ్వర్లు ఈరోజు ఉదయం స్థానిక 58వ డివిజన్, దొరన్న నగర్ వాస్తవ్యురాలు సంతోష రాణి రమేష్(లేట్) ద్వితీయ కుమార్తె చింతమాల సుష్మ వివాహానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గ భవాని పాల్గొన్న 58వ డివిజన్ ప్రముఖులు మున్నేన జగన్, ఉప్పెర్ల సురేష్ చౌదరి, ముత్యం సూర్య, బచ్చలకూర గురుమూర్తి తదితరులు ఉన్నారు.

## ఫోటోలతో కూడిన తుది పోలింగ్ స్టేషన్స్ వార్డుల వారి ఓటర్ల జాబితా విడుదల



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 16 : మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం. రామచంద్రరావు శుక్రవారం నాడు ముసాయిదా ఓటర్ల ఫోటోలతో కూడిన తుది పోలింగ్ స్టేషన్స్ అదేవిదంగా వార్డుల వారి జాబితాను అధికారికంగా విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 18,866గా నమోదు కాగా . ఓటర్ల వివరాలను పారదర్శకంగా వెల్లడించడమే లక్ష్యంగా, ఓటర్ల జాబితాలో వచ్చినటువంటి అభ్యంతరాలను పరిశీలించి ఈ ముసాయిదాను సిద్ధం చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు , 40 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ఓటర్ల వివరములు మొత్తం 18,866 ఓటర్లలో మహిళలు 9,785 మంది ఉండగా, పురుష ఓటర్ల సంఖ్య 9,081గా తెలపటం జరిగింది. ప్రకటన వెలువడిలో మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డ్ ఆఫీసర్స్ , కంప్యూటర్ ఆపరేటర్స్, బిల్ కలెక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.ద

## హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులే



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్** -ఆటో ర్యాలీని ప్రారంభించిన సిపిఐ నేత ప్రకాష్ బాబు : కార్మిక హక్కులు, సంక్షేమం కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ జాతీయ కార్యదర్శి ప్రకాష్బాబు తెలిపారు. శుక్రవారం శ్రీశ్రీ సెంటర్లో శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ ప్రచారంలో భాగంగా ఆటో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్బాబు మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల శ్రమకు తగిన వేతనం లభించడం లేదన్నారు. శ్రమకు తగినవిధంగా వేతనం లభించే చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలమయ్యారని ప్రకాష్బాబు ఆరోపించారు. మోడీ తెచ్చిన లేబర్ కోడ్లు కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని భవిష్యత్తులో కార్మిక వర్గం మరిన్ని క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొవాల్సి వస్తుందని యావత్ కార్మిక లోకం భవిష్యత్తు పోరాటాలకు సంసిద్దులు కావాలన్నారు. ఆటో ర్యాలీ శ్రీశ్రీ విగ్రహం వద్ద ప్రారంభమై నగరంలోని అన్ని ప్రధాన వీధుల్లో సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టి. రామాంజనేయులు, హవేలి ఏరియా సిపిఐ కార్యదర్శి ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పి. మోహన్రావు, శ్రీనివాసరావు, జాకీర్, ఆముదాల వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సిద్దిక్ నగర్ యువకుడు..

**పాముల సందీప్ ను అభినందించిన ప్రముఖులు**



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్):...ఇప్పుడున్న పరిస్థితుల్లో పబ్లిక్,ప్రసెక్టర్లలో ఉద్యోగం రావటం అనేది చాలా గొప్ప విషయం అలాంటిది మారుమూల గ్రామమైన సిద్ధిక్ నగర్ గ్రామానికి చెందిన ఒక సామాన్య సన్నకారు రైతు కుటుంబంలో జన్మించిన పాముల సందీప్ ప్రభుత్వ రంగంలో ఏకంగా మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడంలో అతియోక్తి లేదనడంలో నిజమనే చెప్పవచ్చు.........మండల పరిధిలోని సిద్ధిక నగర్ గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు,మాజీ సర్పంచ్ పాముల.వెంకటేశ్వర్లు రమ దంపతుల కుమారుడు సందీప్ గత ప్రభుత్వం జారీచేసిన ఉద్యగా నియామక నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేశారు.ఈ నేపథ్యంలో మార్చి 2024 నిర్వహించిన సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగంలో ఎంపికైనాడు.డిసెంబర్ 2024లో మండల పరిష్యత్ వాజెడ్ మండలంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం వరించింది.దానితో తృప్తి చెందని సందీప్ గ్రూప్ 1లేదా గ్రూప్ 2లో ఉద్యోగం సాధించాలన్న ఆయన పట్టుదలతో నిర్వహించిన గ్రూప్ 2లో 684ర్యాంకు సాధించినప్పటికీ కేవలం రిజర్వేషన్ కోటలో స్వల్ప 0.4మార్కుల తేడాతో చేజారింది.అయినప్పటికీ ఈ ఏడాది జనవరి16 న హైద్రాబాద్ లోని సచివాలయం లోనీ చీప్ ఇంజనీరింగ్ కార్యాలయంలో అఫాయుట్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.నియామక పత్రాన్ని ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. సందీప్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పుస్తకాల పురుగు అంటూ తన స్నేహితులు అనేవారని తను1వ తరగతునుండి10వరకు పల్లిపాడులోని కార్తీక విద్యాలయం చదివి పదవ తరగతిలో ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించినట్లు వివరించారు.ఖమ్మం లోని శ్రీనారాయణ కాలేజీలో ఇంటర్ పూర్తిచేసి, బిటెక్ మాత్రం ఈ సి ఈ బ్రాంచ్ ఖమ్మం ఎస్ బి ఐ టి లో విద్యను అభ్యసించినట్లు ఆయన తెలిపారు.తన లక్ష్యం గ్రూప్ 1ఉద్యోగం పైన ఉందని అది సాధించేవరకు ఏమాత్రం పట్టు వదలనని,సాధించటం తన లక్ష్యంమన్నారు.మూడు ఉద్యోగాలు సాధించిన పాముల సందీప్ ను విద్య నేర్పిన గురువులు,స్నేహితులు,గ్రామ పెద్దలు,పలువురు చరవాని అభినందించారు.

## ఉవురిమళ్ల సునందకు 'అలిశెట్టి సాహిత్య అవార్డ్ ప్రదానం

**ఉపెద్దింటి అశోక్ కుమార్ చేతుల మీదుగా ఆంతర్యం కథా సంపుటి ఆవిష్కరణ**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సందర్భంగా జగిత్యాలలోని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు "అలిశెట్టి సాహిత్య అవార్డును ప్రముఖ కవయిత్రి, పాఠ్య పుస్తక రచయిత, కీర్తి పురస్కార గ్రహీత వురిమళ్ల సునంద కు ప్రదానం చేశారు. సాహిత్యంలో ఆమె చేస్తున్న విశేష సేవలకు గాను ఈ అవార్డ్ దక్కినట్లు పలువురు సాహితీవేత్తలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ కథా రచయితలు పెద్దింటి అశోక్ కుమార్, కె.వి.నరేందర్ చేతుల మీదుగా సునంద రాసిన ఆంతర్యం కథా సంపుటి ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహితీ వేత్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ కుటుంబానికి సంక్షేమ సొసైటీ చెక్కు అందజేత



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):**
టేకులపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఇటీవల మరణించిన గుగులోత్ రమేష్ కుటుంబానికి రూ 600,000/- (ఆరు లక్షల) రూపాయల చెక్కును టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సొసైటీ ఆధ్వర్యంలో భార్య రోజా కు శుక్రవారం అందజేసినట్లు తెలిపారు. టేకులపల్లి లో నిర్వహించిన సంస్మరణ సభ ,జిల్లా కుటుంబ సంక్షేమ నిధి సొసైటీ కన్వీనర్ డి.దాసు అధ్యక్షత జరిగింది. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని మాట్లాడారు. టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా, మరణించిన టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సొసైటీ సభ్యు లకు, మూడు కోట్లకు పైగా సంఘీభావ విరాళాలు అందజేయడం జరిగిందన్నారు. ఒక సామాజిక స్పృహ కలిగిన సంఘంగా ,తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఈ పథకమును అత్యంత పారదర్శకంగా, నిర్వహించడం జరుగుతుందని, ఒక్కరి కోసం అందరం, అందరికోసం ఒక్కరు అనే నినాదంతో ,ఈ పథకం ప్రారంభించి రెండున్నర సంవత్సరాలు పూర్తయినదన్నారు. అనుకోని సంఘటనల వలన మరణించిన వారి కుటుంబాలకు ఆరు లక్షల రూపాయలు, వారికి ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక సహాయం వచ్చేవరకు వారి కుటుంబ పోషణకు ,ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆకస్మికంగా చనిపోయిన, లేదా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల ఉద్యోగులకు ,రావలసిన ప్రభుత్వ సహాయం వెంటనే రాని సందర్భం ఉందన్నారు.అదేవిధంగా ప్రస్తుతం ఉపాధ్యాయ ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న, పిఆర్సి 2023ను మంచి ఫిట్మెంట్తో వెంటనే ప్రకటించాలని, పెండింగ్లో ఉన్నటువంటి ఐదు డిఏలను వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే వారి ఖాతాలలో జమ చేయాలని, పదవి విరమణ చెందిన వారి బకాయిలు వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్,టీఎస్జిఎల్ఐ, జిఐఎస్ వంటి వంటివి గత రెండు సంవత్సరాల కాలంగా పెండింగ్లో ఉన్నాయని, వెంటనే జమ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, తరగతి ఉపాధ్యాయుడు ఉండే విధంగా తగు చర్యలు తీసుకొని, అభివృద్ధి పరచాలని కోరారు. నూతన విద్యా విధానం 2020 ని ప్రస్తుత పరిస్థితులకు, అనుగుణంగా మార్పులు చేయాలని కోరారు. 2010 కి ముందు నియామకమైన వారిని ,ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారి ఏ జగన్, రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా అధ్యక్షులు బి మురళీమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లంపాటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వి వరలక్ష్మి , ఎం రాజయ్య, జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎఫ్ డబ్ల్యూ ఎస్ జాయింట్ సెక్రెటరీ ఎన్ .కృష్ణ, జిల్లా కార్యదర్శిలు హాథిరాం, పి జయరాజు, ఎం పద్మారాణి ,ఎస్ కే పాషా, డి తావూరియా, రాష్ట్ర కమిటీ సభ్యులు బి కిషోర్ సింగ్, టేకులపల్లి మండల బాధ్యులు డి హరి , టి లక్ష్మణ్, ఇల్లందు మండల బాధ్యులు ఈ రాంబాబు, కే వెంకటేశ్వర్లు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ బి. రామచందర్, జిల్లా సోషల్ మీడియా సభ్యులు బి. మంగీలాల్, జిల్లా ఆ కమిటీ సభ్యులు ఏ వీరన్న , గుండాల మండల బాధ్యులు రూప్సింగ్, సభ్యులు భానుప్రియ, గుగులోత్ రమేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మీ భద్రతే మా లక్ష్యం

- రోడ్ భద్రత నియమాలు
పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా ఉండాలి
ప్రతి పటాలపు పోలీసు సిబ్బంది, అధికారులు
తప్పనిసరిగా సూచనలు పాటించాలి
అర్రైవ్ ఏ లైవ్ రోడ్ సేఫ్టీ కాంపెయిన్ -2026
లో ఎస్.డి.పి.ఓ అబ్దుల్ రెహామాన్






**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్రైవ్ ఏలైవ్ రోడ్ సేఫ్టీ కాంపెయిన్ -2026 మీ భద్రతే మా లక్ష్యం సదస్సును, 6వ బెటాలియన్ చాతకొండలో డీజీపీ బి.శివధర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజు ఆదేశాల మేరకు , కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి పరివేక్షణలో , కొత్తగూడెం ఎస్.డి.పి.ఓ అబ్దుల్ రెహమాన్ విచ్చేసి రోడ్డు భద్రతా నియమాలు , తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రెహమాన్, బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ హెచ్.అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ, బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ముందు నుండి బెటాలియన్ సిబ్బందికి పలుమార్లు సూచించారు. రోడ్డు భద్రత నియమాలు, టూ వీలర్ నందు వెళ్ళేటపుడు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించడం, ఫోర్ వీలర్ నందు వెళ్ళేవారు సీట్ బెల్ట్ ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవింగ్ చేయకుండా, ఫోన్ లో మాట్లాడుతూ, స్టాప్ లైన్ క్రాసింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, వంటివి చేయకుండ, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా ఉండాలవి ప్రతి యొక్క పటాలపు పోలీసు సిబ్బంది, అధికారులు తప్పనిసరిగా సూచనలు పాటించాలని గుర్తు చేశారు. పోలీసు సిబ్బంది, అధికారులు అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని తెలియచేస్తు ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన సదస్సుకు పటాలపు పోలీసు సిబ్బంది, అధికారులు అందరూ పాల్గొని హెల్మెంట్ ధరించి బైక్ ర్యాలీ నీ బెటాలియన్ హెడ్ క్వాటర్స్ చాతకొండ నుండి కొత్తగూడెం రైల్వే స్టేషన్ వరకు "మీ భద్రతే మా లక్ష్యం అనే అవగాహన" బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ లు, హెచ్.అబ్దుల్ రషీద్, కె.శంకర్, సి.ఐలు, ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, కొత్తగూడెం , బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికడదాం

**టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ**




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):** ప్రతీఒక్కరు స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం టేకులపల్లి పీఎస్ పరిధిలోని సులానగర్ ప్రాథమిక వైద్యశాలలో సీఐ బత్తుల సత్యనారాయణ, డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో అర్రైవ్.. అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు, రవాణా, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో అవ గాహన కల్పించేందుకు అర్రైవ్.. అలైవ్ 2026 ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియ మాల గురించి వివరించారు. డ్రైవింగ్లో స్వీయ క్రమశిక్షణ ఉంటే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చ న్నారు. రోడ్డుపై విధులలో పోలీసులు ఉన్నా, లేక పోయినా నిబంధనలను పాటించాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవిం గ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించివివరించారు. డాక్టర్ దినేష్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధన లు పాటించి, క్షేమంగా ఇంటికి చేరాలన్నారు. అనం తరం సులానగర్ ప్రాథమిక వైద్యశాలలో పేషంట్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో సులానగర్ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ దినేష్, స్టాఫ్, పేషంట్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములపల్లి రంగయ్యకు నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) పట్టణ పరిధిలోని హమాలి కాలనీకి చెందిన వేములపల్లి రంగయ్య శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు నివాళులు అర్పించారు.

# ఈనాటి బంధం ఏనాటిదో

**ఆత్మీయులతో ఆనందంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) ఆయన 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఆయన వెంటే ఉంటూ ఆయన ప్రతి విజయం లో ఉన్న కష్టంలో భాగస్వామ్యం వహించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరులుగా ముద్ర వేసుకున్న మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు లను సంక్రాంతి పండుగ సందర్భంగా వారితో ఉన్న బంధాన్ని నెమరు వేసుకుంటూ మంత్రి తుమ్మల ఆత్మీయులతో ఆనందంగా గడిపారు అభివృద్ధికి బ్రాండ్ గా నిలిచిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేసిన నిత్యం వాటి పర్యవేక్షణలో ఉంటూ తుమ్మల వేసిన అభివృద్ధి బాటకు బాసటగా నిలుస్తూ ప్రజా సంక్షేమం కోసం మంత్రి తుమ్మల వేస్తున్న ప్రతి అభివృద్ధి అడుగులో వారు ఉంటూ ఈ ప్రాంత పామాయిల్ రైతుల కష్ట నష్టాలను మంత్రి దృష్టి కి తీసుకువెళ్లి పామాయిల్ రైతుల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న మాజీ జడ్పీటీసీ పైడి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు మంత్రి తుమ్మల అభినందించారు ఈ దృశ్యం వారి అభిమానులకు ఆనందాన్ని కలిగించింది కలకాలం వీరి బంధం ఇలాగే ఉండాలని కోరుకుందాం..